పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం అండ: మంత్రి బొత్స

విశాలాంధ్ర - విజయనగరం: రాష్ట్రంలో పేద ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. ఇంటివద్దకే వైద్య సేవలను అందించేందుకు ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. మండలంలోని ద్వారపూడి గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ సేవలను మంత్రి బొత్స సత్యనారాయణ గురువారం లాంచనంగా ప్రారంభించారు. దీనిలో భాగంగా 104 సంచార వైద్య శాలను ఆయన ప్రారంభించారు. మంత్రి బొత్స మాట్లాడుతూ జిల్లాలోని 66 పిహెచ్‌సిల్లోనూ ఇద్దరు వైద్యులను నియమించామని, ఒక డాక్టర్ ఆసుపత్రిలో ఉంటే, మరో డాక్టర్ 104 వాహనంలో గ్రామాలకు వెళ్లి వైద్యం అందిస్తారని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా, అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలను అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా ఫ్యామిలీ డాక్టర్ విధానానికి మన ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారని అన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ ఎ.సూర్యకుమారి, డీఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ ఎస్‌వి రమణకుమారి, జెడ్‌పి సిఇఓ ఎం.అశోక్‌కుమార్, మండల ప్రత్యేకాధికారి అరుణ కుమారి, ఎంపిపి మామిడి అప్పలనాయుడు, పీఏసీఎస్ అధ్యక్షులు కెల్ల త్రినాథ్, ఎంపీడీఓ గంటా వెంకటరావు, తహశీల్దార్ సిహెచ్ బంగార్రాజు, ఎంఈఓ రాజు, నడిపేన శ్రీనివాసరావు పాల్గొన్నారు.

స్వచ్ఛంద క్లాప్ వెహికల్ డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: స్వచ్ఛంద క్లాప్ వెహికల్ డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏపీ స్వచ్ఛంద క్లాప్ వెహికల్ డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ గౌరవ అధ్యక్షులు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎస్.రంగరాజు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిరుద్యోగ యువత ఉపాధి కల్పనలో భాగంగా స్వచ్ఛంద సంకల్ప్ అనే పథకాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పట్టణాల్లో తడి చెత్త, పొడి చెత్త వేరువేరుగా సేకరించుటకు గాను క్లాక్ వెహికల్స్‌ని ఏర్పాటు చేసి ఎంతోమందికి ఉపాధి కల్పించారు కానీ ప్రభుత్వం తరఫున వేతనాలు చెల్లించే విధానం కాకుండా ప్రైవేట్ ఏజెన్సీలకు ఆ బాధ్యతను అప్పజెప్పడం సమంజసం కాదన్నారు. ప్రభుత్వ ఉత్తర్వులు జీవో నెంబర్ 5 ప్రకారం డ్రైవర్లకు 18,500 వేతనాలు ఇవ్వవలసి ఉన్న ప్రస్తుతం 10,750 రూపాయలు మాత్రమే ప్రైవేట్ ఏజెన్సీలు చెల్లించడం అన్యాయం అన్నారు. ఈ కార్య క్రమంలో యూనియన్ అధ్యక్షులు పి.రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి బంగారు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశనం: లోకం మాధవి

విశాలాంధ్ర - భోగాపురం: వైసీపీ పాలనలో రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు సర్వనాశనం అయ్యాయని జనసేన నెల్లిమర్ల నియోజక వర్గ అభ్యర్థి లోకం మాధవి అన్నారు. లింగాలవలస విమానాశ్రయ నిర్వాసితుల కాలనీని ఆమె గురువారం సందర్శించారు. నిర్వాసిత కోలనీలో అనేక ఇబ్బందులు పడుతున్నామని ఇంటి నిర్మాణానికి 9 లక్షలు ఇచ్చారని అవి ఇంటి పునాదులుకు కూడా చాల్లేదని, రవాణా కోసం పునరావాస ప్యాకేజీలో ఇస్తామన్న 50 వేలు ఇవ్వకుండా అధికారులు మోసం చేసారని నిర్వాసితులు కన్నీటి పర్యంతమయ్యారు. లోకం మాధవి మాట్లాడుతూ అధికారులు నిర్వాసితులను బలవంతగా తరలిస్తున్నప్పుడు ఇక్కడ మౌలిక వసతులు లేవని, నిర్వాసితులు ఇల్లు నిర్మించుకోలేదని ఒక నెల రోజులు సమయం ఇవ్వాలని మేము పోరాడామని, కానీ యుద్ధ ప్రాదిపదికన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని అధికారులు బలవంతంగా నిర్వాసితులను ఇక్కడకు పంపి వీరిని అన్యాయం చేసారని అన్నారు. ప్రతీ విషయాన్ని మేము ప్రశ్నిస్తున్నామని మమల్ని ఇబ్బంది పెడుతున్నారని కాలువ పేరు చెప్పి మిరకిల్ సంస్థ రోడ్డు తప్పించారని అన్నారు.

అక్రమ ఇళ్ల నిర్మాణాలను తొలగించండి

సీపీఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ

విశాలాంధ్ర - బొబ్బిలి: పట్టణంలోని ఐటిఐ కాలనీ, ఇందిరమ్మ కాలనీ, అమ్మి గారి కోనేరు గట్టుల పైన కొంతమంది ఆక్రమణలు చేసి ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నారని అటువంటి కట్టడాలను తక్షణమే మున్సిపల్, రెవెన్యూ యంత్రాంగం స్పందించి తొలగించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ డిమాండ్ చేశారు. గురువారం మున్సిపల్ మున్సిపల్ మేనేజర్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఒమ్మి మాట్లాడుతూ తారకరామ కాలనీని ఆనుకుని ఉన్న చీపురుబందును ఇప్పటికే ఓ ప్రైవేట్ లే అవుట్‌కు లబ్ధి చేకూర్చేందుకు చెరువు కబ్జా చేసి హడావుడిగా సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపట్టారని అన్నారు. ఇందిరమ్మ కాలనీలో ఇప్పటికీ అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారని వాటిని అరికట్టడంలో మున్సిపల్ యంత్రాంగం పూర్తిగా విఫలం చెందిందని ఆరోపించారు. పట్టణంలో ఎటువంటి అనుమతులు లేకుండా కమర్షియల్ కాంప్లెక్స్ వారి ఇష్టానుసారంగా నిర్మాణాలు జరిపితే టౌన్ ప్లానింగ్ అధికారులేమో మామూళ్ల మత్తులో పడి తమకు ఏమీ తెలియనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి మునకాల శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న పాల్గొన్నారు.

ఉత్తరాంధ్రను అభివృద్ధి చేసింది మేమే

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని అభివృద్ధి చేసింది తమ ప్రభుత్వమేనని రాష్ట్ర విద్యా శాఖామంత్రి బొత్స సత్య నారాయణ స్పష్టం చేశారు. చంద్రబాబు నాయుడు తన ఐదేళ్ల పదవీకాలంలో ఉత్తరాంధ్ర కోసం ఏమి చేశారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. స్థానిక ఐస్ ఫ్యాక్టరీ జంక్షన్‌లో మున్సిపల్ కార్పొరేషన్ కొత్తగా ఏర్పాటు చేసి దండి సత్యాగ్రహ విగ్రహాలను మంత్రి బొత్స గురువారం ఆవిష్కరించారు. అభివృద్ధితోపాటు, ప్రజల్లో స్వాతంత్ర్య స్ఫూర్తిని నింపేందుకు ఈ విగ్రహాలు దోహదం చేస్తాయని అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ ఛైర్‌పర్సన్లు కోలగట్ల శ్రావణి, ఇసరపు రేవతీదేవి, కమిషనర్ ఆర్.శ్రీరాముల నాయుడు, ఇతర అధికారులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి బొత్స మీడియాతో మాట్లాడుతూ తమ ప్రభుత్వం విజయనగరం పట్టణాన్ని దశలవారీగా అభివృద్ధి చేయడానికి, సుందరీకరణకు కట్టుబడి ఉందన్నారు. విశాఖలో జరిగిన ఉత్తరాంధ్ర సదస్సులో చంద్రబాబు చేసిన వ్యాఖ్యలను మంత్రి బొత్స తీవ్రంగా ఖండించారు. చంద్రబాబు తన హాయంలో ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం చేసిన ఒక్క కార్యక్రమాన్నైనా చెప్పగలరా ? అని ప్రశ్నించారు. పేద ప్రజలకు ముఖ్యమంత్రి నేరుగా నగదు బదిలీ చేయడాన్ని చంద్రబాబునాయుడు భరించలేకపోతున్నారని బొత్స అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, మున్సిపల్ ఛైర్‌పర్సన్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ ఛైర్‌పర్సన్లు కోలగట్ల శ్రావణి, ఇసరపు రేవతీదేవి, పార్టీ నాయకులు ఆశపు వేణు తదితరులు పాల్గొన్నారు.

CHRIST COLLEGE OF EDUCATION
50 GEORGE TOWN, KOTHAVALASA, VIZIANAGARAM, PIN 535183
B.ED MANAGEMENT QUOTA AND SPOT ADMISSIONS
NOTIFICATION
IN TERMS OF RELEVENT GOVT ORDERS HERE WITH WE ARE INVITING APPLICATIONS FOR ADMISSIONS INTO TWO YEARS B.ED COURSE FOR THE ACADEMIC YEAR 2022-23 UNDER 25% MANAGEMENT QUOTA AND SPOT THE ADMISSIONS SCHEDULE AS FOLLOWS DATE OF RECEIVING APPLICATIONS FROM **08-4-2023 TO 10-04-2023** DATE OF PUBLISHING OF FIRST LIST OF SELECTED CANDIDATE **11-04-2023** DATE OF PUBLISHING OF SECOND LIST **12-04-2023.**
INTERESTED AND ELIGIBLE CANDIDATES MAY APPLY EITHER IN PERSON OR BY POST ON OR BEFORE 10-04-2023 5 PM.
CONTACT NO: **9989030927, 8074066781**
SD/-
PRINCIPAL

JESUS THE SAVIOUR OF NATIONS (JETSON) COLLEGE OF EDUCATION
CHRIST CENTER, GANGUBUDI (VILLAGE) L.KOTA (MANDAL) VIZIANAGARAM (DIST)
B.ED MANAGEMENT QUOTA AND SPOT ADMISSIONS
NOTIFICATION
IN TERMS OF RELEVENT GOVT ORDERS HERE WITH WE ARE INVITING APPLICATIONS FOR ADMISSIONS INTO TWO YEARS B.ED COURSE FOR THE ACADEMIC YEAR 2022-23 UNDER 25% MANAGEMENT QUOTA AND SPOT.
THE ADMISSIONS SCHEDULE AS FOLLOWS. DATE OF RECEIVING APPLICATIONS FROM **08-4-2023** TO **10-04-2023** DATE OF PUBLISHING OF FIRST LIST OF SELECTED CANDIDATE **11-04-2023.** DATE OF PUBLISHING OF SECOND LIST **12-04-2023**
INTERESTED AND ELIGIBLE CANDIDATES MAY APPLY EITHER IN PERSON OR BY POST ON OR BEFORE **10-04-2023** 5 PM.
CONTACT NO: **7013003460**
SD/-
PRINCIPAL

JESUS DOGGA COLLEGE OF EDUCATION
CHURCH ROAD, KOTHAVALASA, VIZIANAGARAM (DIST) 535183
B.ED MANAGEMENT QUOTA AND SPOT ADMISSIONS
NOTIFICATION
IN TERMS OF RELEVENT GOVT ORDERS HERE WITH WE ARE INVITING APPLICATIONS FOR ADMISSIONS INTO TWO YEARS B.ED COURSE FOR THE ACADEMIC YEAR 2022-23 UNDER 25% MANAGEMENT QUOTA AND SPOT.
THE ADMISSIONS SCHEDULE AS FOLLOWS. DATE OF RECEIVING APPLICATIONS FROM **08-4-2023 TO 10-4-2023** DATE OF PUBLISHING OF FIRST LIST OF SELECTED CANDIDATE 11-4-2023
DATE OF PUBLISHING OF SECOND LIST 12-4-2023
INTERESTED AND ELIGIBLE CANDIDATES MAY APPLY EITHER IN PERSON OR BY POS ON OR BEFORE 10-4-2023 5 PM.
CONTACT No: 9440252360, 9182006861
Sd/-
PRINCIPAL

ప్రజల చెంతకే మెరుగైన వైద్యం

విశాలాంధ్ర - శృంగవరపుకోట: ఎస్.కోట మండలం గోపాలపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన 'విలేజ్ హెల్త్ క్లినిక్'లో చేపట్టిన ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాంను ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్య సేవల కోసం డాక్టర్ల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేదని, దానికి పూర్తిగా స్వస్తి చెబుతూ డాక్టరే ప్రజల చెంతకు వెళ్లి వైద్య సేవలను అందజేయడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, సీనియర్ నాయకుడు గులివిల్లి గణేష్, సీతారాంపురం ఎంపీటీసీ గుమ్మడి సన్యాసిప్పడు, గోపాలపల్లి రమణ, రంధి గణేష్ మెడికల్ ఆఫీసర్, వైద్య సిబ్బంది, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నెల్లిమర్ల: గ్రామంలోనే ఉచితంగా వైద్యసేవలు అందించాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ప్రవేశపెట్టారని సౌత్ సెంట్రల్ రైల్వే సలహా సభ్యులు అంబళ్ల శ్రీరాములు నాయుడు అన్నారు. నెల్లిమర్ల మండలం కొండగుంపాంలో గురువారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ఎంపీపీ అంబళ్ల సుధారాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీరాములు నాయుడు మాట్లాడుతూ ప్రతి మండలానికి రెండు పిహెచ్‌సిలు, ప్రతి పిహెచ్‌సిలో ఇద్దరు డాక్టర్లు అందుబాటులో ఉంటారని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచి పతివాడ అప్పన్న, వార్డు సభ్యులు మొయిద రాం బాబు, పతివాడ రాజారావు, నాయకులు రెడ్డి సన్యాసి నాయుడు, పతివాడ గోపి, నడిపేన సీతంనాయుడు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

డెంకాడ: మండలంలోని చింతలవలస గ్రామ పంచాయతీ సచివాలయం 2 పరిధిలో గురువారం ఎంపీపీ బట్టుపల్లి వాసుదేవరావు, వైస్ ఎంపీపీ పిన్నిటి తమ్మునాయుడు ఆధ్వర్యంలో మోపాడ ప్రభుత్వ వైద్యాధికారి పివివి యోగిల బాల అధ్యక్షతన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. 14 రకాల ఆరోగ్య పరీక్షలు 67 రకాల మందులను అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చింతలవలస సర్పంచ్ సిరిగిరి ఎరకమ్మ, రామతీర్థం బోర్డు మెంబర్ బి.రమాదేవి, వార్డు మెంబర్లు, పంచాయతీ కార్యదర్శి, సచివాలయం సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

చీపురుపల్లి: చీపురుపల్లి మండలం రామలింగాపురంలో ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాంను చీపురుపల్లి మండల ఎంపీపీ ఇప్పిలి వెంకటనర్సమ్మ, చీపురుపల్లి మండల జడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, సర్పంచ్ ఇప్పిలి నారాయణమ్మ, డాక్టర్స్ సువర్ణ, శ్రావ్య, ఎంపీడీఓ కె.రామకృష్ణంరాజు ప్రారంభించారు. మంచానికి పరిమితమైన రోగులకు సైతం వారి గ్రామంలోనే వారి గడప వద్దనే అవసరమైన వైద్యం అందించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు సువర్ణ, శ్రావ్య, ఈ ఓ అప్పలనాయుడు, ఇప్పిలి రాము, శ్రీ నీలకంటేశ్వర స్వామి దేవస్థానం డైరెక్టర్ ప్రభాత్ కుమార్, సోషల్ మీడియా మండల కన్వీనర్ మొండేటి కిషోర్, కో- కన్వీనర్ గురాన జన పాల్గొన్నారు.

పబ్లికేషన్
మహారాజశ్రీ బొబ్బిలి సీనియర్ సివిల్ జడ్జికోర్టు వారి దివ్యసముఖమునకు
I.A 185/2022 IN O.S.3/2017
బిట్విన్:
గోపిశెట్టి రోజారాణి వగైరాలు
.......పిటీషనర్లు/వాదులు
ఎండ్:
దేవిరెడ్డి రామారావు (డైడ్) వగైరాలు
....రెస్పాండెంట్లు/ప్రతివాదులు
To
7. అద్దంకి రాధారాణి భర్త లేటు సంపత్ కుమార్ వయస్సు 50 సం.లు, విజయవాడ
8. నలితం జ్యోతి భర్త శ్రీనివాసరావు, వయస్సు 48 సం.లు, విజయనగరం
9. అల్లం అమర భర్త రాజశేఖర్, వయస్సు 42 సం.లు, గాజువాక, విశాఖపట్నం.
10. రంకిరెడ్డి భారతి భర్త నాటినాస్ తండ్రి లేటు రామారావు వయస్సు 40 సం.లు, వెంకంపేట గ్రామం, మక్కువ మండలం పార్వతీపురం మన్యం జిల్లా.
పై నెంబరు దావాలోని పిటీషను పార్టీలుగా చేరే నిమిత్తం ఆర్డరు 22 రూలు 4 ఎల్.ఆర్ పిటీషను దాఖలు చేసియున్నారు. సదరు దావాలోని పిటీషను తే.12-04-2023దికి వాయిదా అయి యున్నది సదరు వాయిదా దినము మీరు స్వయంగా గాని వకీలు ద్వారా గాని పై కోర్టులో ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ యొక్క వాదన దాఖలు చేసుకోగలరు. లేనియెడల మీ పరో క్షమున సదరు పిటీషనులో తీర్మానించబడునని యిందు మూలంగా తెలియజేయడమైనది.
By order
బొబ్బిలి
తేది: 5-4-23
కె.ప్రసాదరావు
పిటీషనరు/వాది తరపు
అడ్వకేట్, బొబ్బిలి

జంఝావతి ప్రాజెక్టును పూర్తి చేయాలి: సీపీఐ

విశాలాంధ్ర - కొమరాడ: జంఝావతి ప్రాజెక్టును ఒరిస్సా ప్రభుత్వంతో చర్చలు జరిపి పూర్తి చేయాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య, సీపీఐ సీనియర్ నాయకులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి.కామేశ్వరరావులతో పాటు పార్వతీపురం మన్యం జిల్లా సిపిఐ పార్టీ నాయకత్వం బృందం ప్రాజెక్టును సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒరిస్సా ఆంధ్రకు సరిహద్దుల్లో ఉన్న జంఝా వతి ప్రాజెక్టు పూర్తి చేస్తే ఆంధ్ర రైతులకు ఉపయోగ పడుతుందని అన్నారు. 2004వ సంవత్సరంలో ముఖ్య మంత్రిగా ఉన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రాజెక్టు దగ్గర రబ్బర్ డ్యాం నిర్మించడం జరిగిందని, ఈ సందర్భంగా వచ్చిన వరదల కారణంగా తాత్కాలికంగా వేసిన రబ్బర్ డ్యాం కొట్టు కుపోయిందని అన్నారు. అప్పటి నుంచి ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వాలు మారినా జంఝావతి ప్రాజెక్టు గూర్చి పట్టిం చుకున్న పాపాన పోలేదన్నారు. ఆంధ్ర ప్రజల రైతుల పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి జగన్ మోహ న్ రెడ్డి ఒరిస్సా ముఖ్యమంత్రి అయిన నవీన్ పట్నాయక్‌తో చర్చలు జరిపి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కూరంగి మన్మదరావు, సహాయ కార్యదర్శి జిల్లా టి.జీవన్న, కార్యవర్గ సభ్యులు గరుగుబిల్లి సూరయ్య, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు బీటి నాయుడు, గోపి నాయుడు, బంగారి, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్‌ను వినియోగించుకోవాలి

విశాలాంధ్ర - కొమరాడ: గ్రామీణ ప్రాంతాల్లో ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌ను వినియోగించుకోవాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి టి.జగన్మోహనరావు అన్నారు. గురువారం కంబవలస పంచాయతీ రాజ్యలక్ష్మీపురం గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాంను ఆయన సందర్శించి వైద్యాధికారి, సిబ్బంది రోగులకు చేపట్టిన ఆరోగ్య తనిఖీలను, రక్త పరీక్షలను పరిశీలించారు. దీర్ఘకాలిక రోగుల, గర్భిణీల ఆరోగ్య పర్యవేక్షణ కార్డులను ఆయన పరిశీలించి అందుతున్న వైద్య సేవలపై అక్కడ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ గత సంవత్సరం అక్టోబర్ 21 నుండి ట్రయల్ రన్ గా ప్రవేశ పెట్టిన ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం నేటి నుండి పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తుందని తెలియ జేస్తూ, ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ద్వారా అందుతున్న సేవలు, ప్రయోజనాలు గురించి అక్కడ ప్రజలకు వివరించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంబటి వెంకటలక్ష్మి, కొమరాడ వైద్యాధికారి సిహెచ్.అరుణ్ కుమార్, నాయుడు, పిహెచ్ఎన్ విజయ కుమారి, వైద్య సిబ్బంది వాణి, శారద, 104 సిబ్బం ది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

58 రకాల స్వీట్లు అమ్మవారికి నైవేద్యం

విశాలాంధ్ర - సీతానగరం: మండల కేంద్రంలోని సువర్ణముఖినదీ తీరానగల రుక్మిణీ సత్యభామసమేత శ్రీవేణుగోపాల స్వామిదేవాలయంతో పాటు శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయంలలో దశమ వార్షిక మహోత్సవములు మూడో రోజు గురువారం ఘనంగా జరిగాయి. గురువారం ఉదయం నిత్యారాధనం, నిత్య హోమములు, తీర్థ ప్రసాదగోష్ఠ కార్యక్రమాలు జరగడంతో పాటు ప్రతీ గురువారం జరిగే శ్రీలక్ష్మి నరసింహస్వామీ వారికి జరిగే ముడుపులు పూజలు ఘనంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు తరలి రావడంతో ఆలయాలు, పరిసర ప్రాంతాలు కిటకిట లాడాయి. సాయంత్రం ఆలయ నిర్వహకులు చెలికాని గోపాల కృష్ణ భారతి దంపతులు దేవునికి సమర్పించిన సారె కార్యక్రమంను ఘనంగా వేదమంత్రాల సాక్షిగా పురోహితులు నిర్వహించారు. ఈకార్యక్రమాలు ఆలయ ప్రధాన అర్చకులు పీసపాటి శ్రీనివాసాచార్యులుతోపాటు ఆమంచి శ్రీనివాసాచార్యులు, పీసపాటి రామానుజాచార్యులు, కె.మురారి, బృందావనం ఉదయ కృష్ణమాచార్యులు, శ్రీనివాసా చార్యులు పాల్గొని పూజలు, కల్యాణాన్ని నిర్వహించారు. దశమ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారంతో ముగుస్తాయని అర్చకులు శ్రీనివాసా చార్యులు తెలిపారు. శుక్రవారం నిత్యారాధనం, నిత్యహోమములు, చూర్ణోత్సవం, వసంతోత్సవం, సువర్ణముఖీనదిలో చక్రస్నానోత్సవం, తీర్థ ప్రసాదగోష్ఠ, ద్వాదశారాధనలు, పూర్ణాహుతి, ధ్వజపతాక విసర్జన, పవలింపుసేవ తీర్థ ప్రసాద గోష్ఠ ఉంటుందని తెలిపారు.ముగింపు రోజున భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామీ వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని తెలిపారు.

పెద్దూరులో ఫ్యామిలీ డాక్టర్

విశాలాంధ్ర - సీతంపేట: పెద్దూరు సచివాలయం పరిధిలో ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఫ్యామిలీ డాక్టర్ పథకం వాహనాన్ని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.నవ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ ఇంటింటికి వైద్యం అందించే మంచి ఆలోచనతో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఫ్యామిలీ డాక్టర్ వైద్య పథకాన్ని ప్రవేశ పెట్టడం ఎంతో సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ వో డాక్టర్ కె.విజయ పార్వతి, పెద్దూరు సర్పంచ్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చెట్టును ఢీకొట్టిన బొలేరో: ఇద్దరికి గాయాలు

విశాలాంధ్ర - కురుపాం: పార్వతీపురం నుంచి గుమ్మలక్ష్మీపురం వైపు బాయిలర్ కోళ్ళతో వెళ్తున్న బొలేరో వ్యాను గుమ్మ సమీపంలో మామిడి చెట్టును ఢీకొంది. దీంతో డ్రైవర్, క్లీనర్‌లకు తీవ్ర గాయాలు కాగా వాహనం పూర్తిగా నుజ్జయింది. క్షతగాత్రులకు గుమ్మలక్ష్మీపురం సామాజిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించారు.

నూతన భవన నిర్మాణాల తనిఖీ

విశాలాంధ్ర - పార్వతీపురం/బెలగాం: కొత్తగా నిర్మితమవుతున్న క్లాస్ రూంలు, రోడ్లను పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి.విష్ణు చరణ్ తనిఖీ చేశారు. పార్వతీపురం మండలం చినమరికి గ్రామం నుండి ఆర్.కె బట్టివలస గ్రామంనకు మధ్య జరుగుచున్న బిటి రోడ్డు నిర్మాణంను గురువారం పరిశీలించారు. నాబార్డ్ నిధులతో నిర్మాణం జరుగుతున్న బాలుర గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ ఇంజినీర్ జె. శాంతీశ్వ రరావు, డిఇ, ఎఇ తదితరులు పాల్గొన్నారు.

13 నుంచి జగనన్నతో చెప్పుకుందాం

విశాలాంధ్ర - బెలగాం : పార్వతీపురం మండలం పరిధిలో గల 20 సచివాలయాల వెల్ఫేర్ డిజిటల్ అసిస్టెంట్లతో కలసి ఎమ్మెల్యే అలజంగి జోగారావు గురువారం తన క్యాంపు కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించి ఈనెల 13వ తేదీ నుంచి జగనన్నతో చెప్పుకుందాం కార్యక్రమంలో మన ప్రాంతం నుంచి ఎవరైనా తమకు సమస్య పరిష్కారం కాలేదని తెలిపితే వెంటనే వారి సమస్యపై స్పందించే సమాచారం మీ వద్ద సిద్ధంగా ఉండాలని అందుకు మీరంతా కూడా ప్రజలందరి యొక్క సమగ్ర సమాచారం మీ వద్ద సిద్ధంగా ఉండాలని తెలిపారు. అలాగే అర్హులందరికీ అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు తప్పక అందేలా మీరంతా కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు బలగ రేవతమ్మ, ప్రజా ప్రతినిధులు, ఎంపిడిఓ, సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

హమాలీల సమస్యల పరిష్కారానికి చర్యలు

విశాలాంధ్ర - పార్వతీపురం/బెలగాం : జిల్లా హమాలీల సమస్యలు త్వరగా పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ ఓ. ఆనంద్ తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా పౌరసరఫరా శాఖ నేతృత్వంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో హమాలీల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. హమాలీల హక్కులను కాపాడుటకు సహకరిస్తామని, అదే సమయంలో బాధ్యతగా పనులు నిర్వహించాల్సిన అవసరం ఉందని సూచించారు. జిల్లాలో పరిష్కారం కాని అంశాలు ఉంటే రాష్ట్ర స్థాయి అధికార్ల దృష్టికి తీసుకొని వెళ్ళడం జరుగుతుందని తెలిపారు. స్థానికంగా ఉండే సమస్యలను వారం రోజులలో పరిష్కారించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరా మేనేజర్ ఎండి నాయక్, జిల్లా పౌర సరఫరా అధికారి కెఎల్ఎన్ మూర్తి, హమాలీలు పాల్గొన్నారు.

గ్రామస్థాయిలో ఆరోగ్య సేవలు అందించేందుకే ఫ్యామిలీ డాక్టర్

ఎమ్మెల్యే జోగారావు

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్: గ్రామస్థాయిలో ఆరోగ్య సేవలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం ప్రారంభించిందని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. గురువారం నర్సిపురం గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ విధానం వాహనాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రక్తపోటు, మధుమేహం రోగులకు చికిత్స, మందులు అందించబడతాయని, శస్త్రచికిత్స చేయించుకున్న పేషంట్స్‌ను ఇంటివద్దనే కలిసి వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రతి వైద్యుడు నెలకు రెండుసార్లు షెడ్యూల్ ప్రకారం అదే గ్రామానికి సందర్శించేలా 6-7 గ్రామ సచివాలయాలతో మ్యాప్ చేయబడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాజీ శోభారాణి, జెడ్పీటీసీ బలగ రేవతమ్మ, వైస్ ఎంపీపీ పి.శంకరరావు, ఎస్.జగన్నాథం, మండల పార్టీ నాయకులు బి.రమేష్, బి.చిట్టిరాజు, సర్పంచులు ఎంపీటీసీలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిఒక్కరికీ మెరుగైన వైద్యం

విశాలాంధ్ర - కురుపాం: రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన ప్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ వాహనాలను ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి గురువారం ప్రారంభించారు. చినమేరంగి సామాజిక ఆరోగ్య కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ ప్రతి ఇంటికి ఆరోగ్యం అందేవింధంగా ఆరోగ్యశ్రీ ఆసుపత్రులను కూడా టాగ్ చేస్తూ మెరుగైన వైద్యం ప్రతి ఒక్కరికీ అందేవిధంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినందుకు మన ప్రియతమ ముఖ్య మంత్రి జగన న్నకు కురుపాం నియోజక వర్గ ప్రజల తరుపున ధన్యవాదాలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో జియమ్మ వలస జెడ్పీటీసీ, ఇతర ప్రజా ప్రతినిధులు, వైద్యాధికారులు పాల్గొన్నారు.

మండలంలో సర్వే రాళ్లు

విశాలాంధ్ర - మక్కువ: మండలంలో సర్వే రాళ్ళు ఏర్పాటు చేస్తున్నామని రెవిన్యూ డివిజనల్ అధికారి కె.హేమలత అన్నారు. రీ సర్వే పూర్తి అయిన గ్రామాల్లో సర్వే రాళ్ళు ఏర్పాటు చేయడంలో భాగంగా ఎన్.ఆర్ పురంలో రెవిన్యూ డివిజనల్ అధికారి తనిఖీ చేశారు. రీ సర్వే పూర్తి అయిన గ్రామాల్లో మే 15 నాటికి సర్వే రాళ్ళు ఏర్పాటు చేస్తున్నామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్, సూర్యనారాయణ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రశాంతంగా 10వ తరగతి పరీక్షలు

విశాలాంధ్ర -సీతంపేట: ఐటీడీఏ పరిధిలో గల ఏపీ ఆర్ బాలుర పాఠశాల, హొద్దుబంగి బాలికల ఆశ్రమ పాఠశాలలో జరుగుతున్నటువంటి 10వ తరగతి పరీక్ష కేంద్రాలను ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి నవ్య ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. విద్యార్థులంతా బాగా చదువుకుని ప్రశాంతంగా పరీక్షలు రాస్తున్నారని పిఓ నవ్య తెలిపారు.

ఉపాధి కూలీలకు అలవెన్సులు ఇవ్వాల్సిందే

విశాలాంధ్ర - జామి: మండుటెండలో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు తగిన అలవెన్సులను వెంటనే మంజూరు చేయాలని ఎవి వ్యవసాయ కార్మిక సంఘం ఎస్‌కోట డివిజన్ నేత దేగల అప్పలరాజు డిమాండ్ చేసారు. రెండు రోజులుగా ఆయన మండలంలోని లక్ష్మీపురం, జెడి. వలస, ఆర్‌బి.పురం, అలమండ తదితర గ్రామాలలో పర్యటించి ఉపాధి కూలీలతో సమావేశాలను నిర్వహించారు. ఎండలో పనిచేస్తున్న కూలీలకు ఎటువంటి రక్షణ లేకుండా పనిచేయిస్తున్నారని అన్నారు. వేసవి అలవెన్సు లతోపాటు మజ్జిగ, మంచినీటి అలవెన్సులను మంజూరు చేయాలని, గిట్టుబాటు కూలీ వచ్చేలా చూడాలన్నారు.

గ్రీన్ అంబాసిడర్లకు బకాయి జీతాలు చెల్లించాలి

విశాలాంధ్ర - దత్తిరాజేరు: మండల పరిషత్ కార్యాలయంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి వి.లక్ష్మి ఆధ్వర్యంలో గురువారం గ్రీన్ అంబాసిడర్లతో కలిసి మండల పరిషత్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం పంచాయతీ అధికారి ఆర్ వాణిశ్రీకి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రీన్ అంబాసిడర్లుకు ప్రభుత్వం ప్రకటించిన పదివేల రూపాయలు, ఉద్యోగ భద్రత, ఈఎస్ఐ సౌకర్యం, గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు.

కన్నుల పండువగా సీతారాముల కళ్యాణం

విశాలాంధ్ర - లక్కవరపుకోట/జామి: లక్కవరపుకోట మండలంలోని ఖాసాపేట గ్రామంలో ఉన్న రామాలయంలో గురువారం

శృంగవరపుకోట నియోజకవర్గం ఇంఛార్జ్ ,మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్ దంపతులు చేతుల మీదగా ఆలయ ప్రధాన అర్చకులు ఆధ్వర్యంలో సీతారాములవారికి అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవ వేడుకలు చేశారు. అనంతరం శ్రీరాముని పట్టాభిషేకం చేసి భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో శృంగవరపుకోట నియోజకవర్గం తెలుగు యువత ఉపాధ్యక్షులు, ఖాసాపేట గ్రామం సర్పంచ్ కోళ్ళ భూపాల్ నాయుడు, వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ కొట్యాన విజయ్ కుమార్, ఖాసాపేట గ్రామం వైస్ సర్పంచ్ కొట్యాన శ్రీను, వార్డు మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఎస్‌సి ఉత్తీర్ణులైన వారికి శిక్షణ

విశాలాంధ్ర - విజయనగరం: కొండకరకాం గ్రామంలో సెంట్రల్ ట్రైబల్ యునివర్సిటీ పక్కన వున్న ట్రైబల్ స్కిల్ సెంటర్ లో 18 నుంచి 28సంవత్సరాల మధ్య వయసు కలిగిన యువకులకు రిఫ్రిజిరేటర్, ఎయిర్ కండిషనింగ్, వాషింగ్ మిషన్‌కు సంబంధించి ఉచిత శిక్షణ అందించి, డైకిన్ సంస్థలో ఉద్యోగావకాశాలు కల్పించడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి నీలం గోవిందరావు తెలిపారు. Shortcut.at/wyjz5 వెబ్‌సైట్లో పేరు నమోదు చేసుకోవాలని, 9052057825,8099461303కు సంప్రదించాలన్నారు.

పోడు పట్టాలు ఇప్పించరూ.....

విశాలాంధ్ర - దత్తిరాజేరు: షికారుగంజి పంచాయతీ ఎన్‌టి వలస గ్రామానికి చెందిన 30 కుటుంబాలు గత 20 ఏళ్లుగా నివసిస్తున్నారు. వ్యవసాయ జిల్లా కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలమండ ఆనందరావు ఆధ్వర్యంలో గురువారం వినతులతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి కరెంటు, రోడ్డు సదుపాయంతో పాటు కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీ కరణ పత్రం మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజనులు సీతన్న, వేణు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురండి

విశాలాంధ్ర - తెర్లాం: మండల కేంద్రంలో గురువారం సర్వసభ్య సమావేశం జరిగింది. ఎంపీపీ ఎన్.ఉమాలక్ష్మి, జెడ్పీటీసీ గర్భాపు లూర్థు, వైస్ ఎంపీపీ చేపేన సత్యన్నారాయణ, ఎండీఓ ఎస్.రామకృష్ణ, తహశీల్దార్ డి.రాజేశ్వరరావు పాల్గొన్నారు. ఎంపీడీఓ రామకృష్ణ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కుసుమూరు సర్పంచ్ తెంటు సత్యం మాట్లాడుతూ తమ గ్రామాల్లో విద్యుత్ సనస్య ఎక్కువగా ఉందని, అలాగే మా గ్రామ వీఆర్వో ఎప్పుడూ రావడం లేదని తెలిపారు. విధులకు రానందువలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు. కార్యక్రమంలో చీకటి పేట సర్పంచ్, కూనాయవలస సర్పంచ్, ఎంపీటీసీలు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

కొనిసలో కుటుంబ వైద్య విధానం

విశాలాంధ్ర - గజపతినగరం: మండలంలోని కొనిస గ్రామంలో గురువారం కుటుంబ వైద్య విధానాన్ని జెడ్పీటీసీ గార తౌడు ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రతి ఒక్కరికి విద్య, వైద్యం అందించాలన్నదే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పప్పు సుదర్శనం, వైద్యాధికారులు డాక్టర్ సాయి కృష్ణారెడ్డి, డాక్టర్ అనూజ్ రాయి, డాక్టర్ ప్రియాంక, వైసీపీ నాయకులు కరణం ఆదినారాయణ, సిరం రెడ్డి కుమార్, డీఈవో సంతోష్ పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్యం: ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర - బొబ్బిలి: గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలకమైన నిర్ణయం తీసుకొని ముందడుగు వేసిందని స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు పేర్కొన్నారు. గురువారం మండలంలోని పక్కి గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ వైద్య సేవలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పక్కి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నూతనంగా మంజూరైన 104 వాహనాన్ని జెండా ఊపి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో 24 గంటల పాటు వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శంబంగి లక్ష్మీ,మండల పార్టీ అధ్యక్షులు శంబంగి వేణుగోపాలనాయుడు, సర్పంచ్ గంట పైడిరాజు,వైద్యాధికారి సిహెచ్ రమేష్ పాల్గొన్నారు.

మీరు వృద్ధులు కాదు .. సామాజిక శాస్త్రవేత్తలు

విశాలాంధ్ర- జామి: సమాజంలో మంచి జరుగుతుంది అంటే దానికి కారణం ప్రస్తుతం వృద్ధాప్యంలో ఉన్నవారు తమ యుక్త వయస్సులో పడిన కష్టమేనని ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పూర్వపు వ్యవసాయ సలహాదారులు ఎన్.డి.ఆర్.కె.శర్మ అన్నారు. గురువారం మండలంలోని అట్టాడ బి.ఎన్.ఆర్. ఆశ్రమం సందర్శించిన ఆయన వృద్ధులతో మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం రెండూ దేశ అభివృద్ధికి రెండు కళ్ళు లాంటివని అందుకే మహాత్మా గాంధీ గ్రామాలు దేశానికి పట్టుగొమ్మలని నినాదాలు చేశారని గుర్తు చేశారు.

భీశెట్టి ఫౌండేషన్ చైర్మన్ భీశెట్టి బాబ్జి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో వృద్ధుల శాతం పెరిగిందని వృద్ధుల కోసం కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తున్నా కూడా సమయానికి వారికి భోజనం అందించే వ్యవస్థ అవసరం ఎంతో ఉందని అందుకే బి.ఎన్.ఆర్. అశ్రమంలో తమకున్న శక్తి మేరకు వృద్ధులకి సమయానికి భోజనం అందచెయ్యడం జరుగుతుందని అన్నారు. అశ్రమం తరపున శర్మని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాతృభూమి సేవా సంఘం కార్యదర్శి ఇప్పలవలస గోపీ, అశ్రమం నిర్వహకురాలు మట్టా లావణ్య తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యానికే కుటుంబ వైద్యుడు కార్యక్రమం

విశాలాంధ్ర - వేపాడ: ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు కుటుంబ వైద్యుడు కార్యక్రమమును రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టారని డిసిసిబి చైర్మన్ వేచలపు వెంకట చినరామునాయుడు, ఎంపిపి దొగ్గ సత్యవంతుడులు అన్నారు. గురువారం వేపాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నీలకంఠ రాజపురంలో కుటుంబ వైద్యుడు కార్యక్రమాన్ని డిసిసిబి చైర్మన్ వి.వి చినరామునాయుడు లాంఛనంగా ప్రారంభించగా బొద్దాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు చేతుల మీదుగా కుటుంబ వైద్యుడు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి మూకల కస్తూరి, గ్రామ సర్పంచు గొటివాడ దేవి, ఉప సర్పంచ్ కండిపల్లి పెదనాయుడు, సోంపురం ఎంపీటీసీ ఆకుల సత్యనారాయణ, వైసీపీ నాయకులు ద్వారపూడి గంగునాయుడు, వైద్యాధికారులు ఏ ధరణి, రాజు, సతీషులు, సిహెచ్‌ఓ ఆంజనేయులు పాల్గొన్నారు.

మంత్రి అమర్నాథ్‌ని బర్తరఫ్ చేయాలి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: అధికార దుర్వినియోగానికి పాల్పడిన ఐ.టి.శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్‌ని తక్షణం మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని జనసేన నాయకుడు గురాన అయ్య లు డిమాండ్ చేశారు. గురువారం తన కార్యాల యంలో ఏర్పాటు చేసిన ఆయన మాట్లాడుతూ అమా యక విద్యార్థుల మీద తన ప్రతాపాన్ని చూపేందుకు మంత్రి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారన్నారు. తాను వెళ్తున్న సమయంలో పవన్ కల్యాణ్‌కి మద్దతుగా విద్యార్థులు నినాదాలు చేస్తుంటే సహించలేక ఇటు వంటి దాడులకి పాల్పడేటట్లు ప్రేరేపిస్తారా అని ప్రశ్నించారు. నోటికి ఏది వస్తే అది మాట్లాడే వ్యక్తికి మం త్రి పదవి ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై మంత్రి ఆదిమూలపు సురేష్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని గురాన అయ్యలు అన్నారు. జగన్మోహన్‌రెడ్డి దగ్గర మెప్పుకోసం కొందరు మంత్రులు జనసేనానిపై అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా వైకాపా మంత్రులు, ప్రజాప్రతినిధులు చౌకబారు విమర్శలు మానుకోవాలని హితవుపలికారు.

ఆలిండియా పోలీసు అథ్లెటిక్స్ మీట్‌లో కాంస్యం

విశాలాంధ్ర - విజయనగరం క్రైమ్/భోగాపురం: ఆలిండియా 71వ పోలీస్ అథ్లెటిక్స్ మీట్‌లో ఖో ఖో విభాగంలో కాంస్య పతకం సాధించిన జిల్లాకు చెందిన క్రీడాకారులను ఎస్ పి యం.దీపిక గురువారం తన కార్యాలయంలో అభినందించారు. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం లక్నోలో మార్చి 21 నుండి 25 వరకు జరిగిన 71వ అఖిల భారత పోలీసు అథ్లెటిక్స్. క్లస్టర్ మీట్ 2022 - 2023 నిర్వహించారు. జాతీయ స్థాయిలో జరిగిన ఈ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసు ఖోఖో జట్టు కాంస్య పతకం సాధించగా, ఖోఖో జట్టులో సభ్యులైన జిల్లాకు పోలీసులను ఎస్పీ అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 15 మంది సభ్యులు కలిగిన రాష్ట్ర పోలీసు జట్టు ఖోఖో విభాగంలో జాతీయ స్థాయిలో కాంస్య పతకం సాధించగా, ఆ జట్టులో జిల్లా పోలీసుశాఖకు చెందిన నలుగురు కానిస్టేబుళ్ళు క్రియాశీలకంగా వ్యవహరించి, తమ క్రీడా ప్రతిభను చాటారన్నారు. జిల్లా పోలీసుశాఖకు చెందిన ఎం.లక్ష్మణ (ఎస్టీఎఫ్ కానిస్టేబులు), పి.హరీష్ (సివిల్ కానిస్టేబులు, భోగాపురం పిఎస్), పి.రాము (ఎస్టీఎఫ్ కానిస్టేబుల్), ఎస్.అప్పలరాజు (ఎస్టీఎఫ్ కానిస్టేబులు) రాష్ట్ర ఖోఖో జట్టు విజయాల్లో క్రియాశీలక పాత్ర పోషించారన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పోలీసు జట్టు ఖోఖో విభాగంగా కాంస్య పతకం సాధించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ డిఎస్పీ ఎల్.శేషాద్రి, ఎస్టీఎఫ్ ఆర్ఎస్ఐ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనంపై వెళ్తున్న యువకుడు మృతి

విశాలాంధ్ర - తెర్లాం: నాలుగు రోజులు సెలవు వచ్చిందని తన తల్లిదండ్రులను చూసేందుకు వచ్చిన ఆ యువకుడు శవమై విధి ఆ తండ్రికి తీవ్ర బాధను మిగిల్చింది. తల్లిదండ్రులు ఫిర్యాదు మేరకు పోలీసులు వివరాలు ఇలా ఉన్నాయి. బుధవారం రాత్రి జరిగిన ప్రమాదంలో సాంబార్కి శేఖర్(18) అనే యువకుడు ద్విచక్ర వాహనంపై వెళుతుండగా ప్రమాదవశత్తు తనకు తానుగానే కింద పడి మృతి చెందాడు. శేఖర్ ప్రస్తుతం రఘు ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ద్విచక్ర వాహనంపై రాత్రి సమయంలో వెళ్లాడని ఎంఆర్ అగ్రహారం గ్రామ సమీపంలోకి వెళ్లేసరికి వాహనాన్ని గమనించి బ్రేక్ వేశాడని ఈ క్రమంలో వాహనం అదుపుతప్పి రోడ్డుకు అడ్డంగా పడిపోయి అక్కడికక్కడే మృతి చెందాడని స్థానిక ఎస్సై ఆర్ రమేష్ తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నరిసిపురంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున నియోజకవర్గ ప్రజలతో మమేకమయ్యే జగనన్నే మా భవిష్యత్తు అనే భారీ కార్యక్రమాన్ని ఈనెల 7వ తేదీ నుంచి ప్రారంభం చేయడం జరుగుతుందని ఇందులో భాగంగా ఈ రోజు నరిసిపురం గ్రామంలో పోస్టల్ విడుల చేయడం జరిగిందని ఎమ్మెల్యే అలజంగి జోగారావు తెలిపారు. 20వ తేదీ వరకు 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా 14 రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో 7 లక్షల మందిదాకా ప్రధాన కింది స్థాయి కార్యకర్తలు మా పదాధిదళంగా వ్యవహరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ, ఎంపీపీ, వైస్ ఎంపీపీలు, వైసీపీ సీనియర్ నాయకులు, పార్టీ అధ్యక్షులు, జేసిఎస్ కన్వీనర్లు, సచివాలయం కన్వీనర్లు పాల్గొన్నారు.

బాలికల గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-నెల్లిమర్ల: నెల్లిమర్ల డాక్టర్ బి అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలను గురువారం సాంఘిక సంక్షేమ విద్యాలయాలశాఖ కార్యదర్శి ఆర్ పావన్ మూర్తి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి తగు సూచనలు చేశారు. పదోతరగతి విద్యార్థులను పరీక్షలు ఎలా రాశారో అడిగి తెలుసుకున్నారు. ఎనిమిదో తరగతి విద్యార్థులు ట్యాబ్‌లు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా సమన్వయకర్త బలగ చంద్రావతి, ప్రిన్సిపాల్ ఉషారాణి పాల్గొన్నారు.

ముమ్మరంగా పారిశుద్ధ్యం పనులు

విశాలాంధ్ర - వేపాడ: మండలంలోని అరిగిపాలెం గ్రామపంచాయతీలో గురువారం సర్పంచ్ దుల్ల లక్ష్మి సారథ్యంలో పంచాయతీ కార్యదర్శి యశోద పారిశుద్ధ్యం పనులు ముమ్మరంగా చేపట్టారు. గ్రామంలోని మధ్య వీధి,మెయిన్ రోడ్, మిగతా అన్ని వీధుల్లోని పేరుకుపోయిన చెత్తాచెదారం తొలగించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ దుల్ల సన్యాసిరావు,వైసిపి నాయకుడు దుల్ల నాయుడు బాబు,మల్లవరపు ఎర్రయ్య బాబు,ఏఎన్ఎం వెంకటలక్ష్మి, ఆశా కార్యకర్త ఎర్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ 44వ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర - గజపతినగరం: గజపతినగరం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి కార్యాలయం వద్ద నియోజకవర్గ కన్వీనర్ దేవర ఈశ్వరరావు పార్టీ పతాకాన్ని ఎగరవేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే భారతీయ జనతా పార్టీ అతిపెద్ద పార్టీ అని అన్నారు బిజెపి ప్రారంభం నుంచి ఇప్పటివరకు ప్రజలకు ఎన్నో సేవలు అందించింది అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అరిసెట్టి ఏడుకొండలు, దుర్గాప్రసాద్, చలం తదితరులు పాల్గొన్నారు.

అరిగిపాలెంలో చలివేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర - వేపాడ: మండలంలోని అరిగిపాలెం గ్రామంలో సర్పంచ్ దుల్ల లక్ష్మి ఆధ్వర్యంలో గురువారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ దుల్ల సన్యాసిరావు, పంచాయతీ కార్యదర్శి యశోద, ఆరోగ్య కార్యకర్త వెంకటలక్ష్మి, ఆశా కార్యకర్త ఎర్నమ్మ, గ్రామస్తులు హనుమంతు ఈశ్వరరావు, గాలి తులసి పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు

విశాలాంధ్ర - బెలగాం : మండలానికి ఒక 104 వాహనాన్ని ట్రెయిలర్ రన్‌గా వైద్య సేవలు ఇంత వరకు అందించడం జరిగింది. ఇపుడు సీతానగరం మండలానికి రెండు వాహనాలు సీతానగరం, పెద్దంకలాం, ఈ రెండు వాహనాలు గురువారం నుండి పూర్తి స్థాయిలో గ్రామంలో ప్రజలకు వైద్య సేవలు అందించడం జరుగు తుంది. ఈ సందర్భంగా డాక్టర్ బి.నిహారిక మాట్లాడుతూ ఈ వాహనంలో జనరల్ ఔట్ పేషెంట్ సేవలు, బిపి, షుగర్, గర్భిణిలు, బాలింతలు, చిన్న పిల్లలకు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు అదే విధంగా మంచానికే పరిమితం అయిన వారు అందరి ఇళ్లకు వెళ్లి వైద్య సేవలు అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తెరిజమ్మ, వైద్య సిబ్బంది, 104 సిబ్బంది దుర్గాప్రసాద్, ప్రసాద్ పాల్గొన్నారు.

అయ్యప్ప జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: పట్టణంలోని ఉడా కాలనీలో గల అయ్యప్ప స్వామి వారి ఆలయంలో రెండు రోజులుగా జరుగుతున్న అయ్యప్ప స్వామి వారి జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా ముగిసాయి. అత్యంత భక్తిశ్రద్ధలతో ఈ ఆలయంలో నిర్వహించిన ఈ వేడుకల్లో భాగంగా దేవాలయ కమిటీ అధ్యక్షుడు కోట్ల సుగుణాకర రావు, గురుస్వామి కందాల సాయి బాబా ఆధ్వర్యంలో రెండవ రోజైన గురువారం ఉదయం హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వామి కందాల సాయిబాబా మాట్లాడుతూ గణపతి, సుబ్రహ్మణ్యస్వామి, కుమారస్వామి, మార్యాపురోత్తమ దేవత మూర్తులు విగ్రహాలతో నిర్మించిన ఏకైక కోవెల కావడంతో భక్తులు ఇరుములకు ఇక్కడకు రావడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రరావు, కొత్తలి ఎర్రి నాయుడు, ఆదిత్య, లైన్ మేన్ వాసు తదితరులు పాల్గొన్నారు. భక్తులు ఆలయానికి బీరువాను విరాళంగా అందజేశారు.

భారీ బైకు ర్యాలీ

విశాలాంధ్ర - డెంకాడ: భారతీయ జనతా పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నెల్లిమర్ల నియోజకవర్గం లో విజయనగరం భాజాపా జిల్లా ఉపాధ్యక్షుడు, నెల్లిమర్ల నియోజకవర్గ ఇంచార్జి బూర్లే శ్రీధర్ భారీ బైకు ర్యాలీ నిర్వహించారు. నెల్లిమర్ల, పుసపాటి రేగ డెంకాడ మండలాల్లో జెండా ఆవిష్కరణలు చేసి ఎగరవేసారు. ఈ కార్యక్రమంలో నెల్లిమర్ల నియోజకవర్గ భాజపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఘనంగా ఆవిర్భావ దినోత్సవం జరిపారు.

టేకు, వెదురు లాట్‌ల విక్రయం

విశాలాంధ్ర - పార్వతీపురం : టేకు, వెదురు లాట్‌ల విక్రయానికి చర్యలు చేపట్టామని జిల్లా అటవీశాఖ అధికారి జిఎపి ప్రసూన తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. 142 లాట్ ల టేక్ కలప, ఒక వెదురు లాట్ అమ్మకానికి ఉన్నాయని అన్నారు. ఆసక్తి కలవారు ఏప్రిల్ 10వ తేదీన సాలూరు ప్రభుత్వ వెదురు అమ్మకం డిపో వద్దకు రావలసినదిగా కోరారు. 948 దుంగలు (లాగ్స్) గల 142 టేక్ లాట్ లో రూ.29,02,232 విలువ గల 55.54 క్యూబిక్ మీటర్లు, వెదురు లాట్ లో రూ.71,840 విలువ చేసే 4 వేల కర్రలు ఉన్నాయని వివరించారు.

ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేసిన మంచిని చెప్పండి

విశాలాంధ్ర - శృంగవరపుకోట: ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అందజేసిన పథకాలు, చేసిన మంచిని ప్రజలకు చెప్పాలని గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, పార్టీ నాయకులకు పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ హర్షవర్ధన్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. ఎస్.కోట మండలంలోని ధర్మవరం, ఎస్.కోట సచివాలయం-3 పరిధిలోని గృహసారథులకు ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అధ్యక్షతన కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రెసిడెంట్ మోపాడ కుమార్, వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, గులివిల్లి గణేష్, జెసిఎస్ మండల ఇంచార్జ్ కె.వెంకట్రావు, అల్లు మహాలక్ష్మి నాయుడు, పోతనపల్లి వెంకట్రావు, ఎంపిటిసి డి. కనకమహాలక్ష్మి, అల్లు సుధీర్, జి. పైడితల్లి, అవతారం, చామలాపల్లి సర్పంచ్ సూర్యారావు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న గ్రామ వలంటీర్

విశాలాంధ్ర - వేపాడ/లక్కవరపకోట: లక్కవరపుకోట మండలంలోని దాసుళ్ల పాలెం గ్రామ వాలంటీర్ కుంచంగి అప్పలరాజు తన మానవ త్వాన్ని చాటుకున్నారు. గ్రామానికి చెందిన కుంచంగి అమ్మన్న అనే వృద్ధురాలు గత కొంతకాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతూ విశాఖపట్నం కెజిహెచ్‌లో డయాలసిస్ వైద్యం చేయించు కుంటుంది. గ్రామ వాలంటీ తన సొంత ఖర్చులతో విశాఖపట్నం కేజీహెచ్ కు చేరుకొని తన పింఛన్ సొమ్మును అందజేశాడు. ఈ విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ మమ్మన ధనలక్ష్మి, వైసీపీ నాయకులు ముమ్మన ప్రసాద్, గ్రామస్తులు సంతపురి సతీష్,సురేష్ కుమార్,రామెల్ల త్రిమూర్తి,టి.సూరిబాబు(పండు),కుంచంగి దేముడు(దేవి ప్రసాద్),నూకరాజు,సన్యాసి, సత్యం, ఉపాధి క్షేత్ర సహాయకుడు సూరిబాబు, గ్రామ వాలంటీర్ అప్పలరాజు సేవలను మెచ్చుకొని హర్షం వ్యక్తం చేశారు.

పీజీ అడ్మిషన్లకు సీయూఈటీ పరీక్ష

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం 2023-24 విద్యా సంవత్సరానికి గాను నిర్వహిస్తున్న వివిధ పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రాములు అయిన ఎమ్మెస్సీ కెమిస్ట్రీ, ఎమ్మెస్సీ బయోటెక్నాలజీ, మాస్టర్ అఫ్ సోషల్ వర్క్, మాస్టర్ అఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్, మాస్టర్ అఫ్ ట్రైబల్ స్టడీస్, మాస్టర్ అఫ్ ఇంగ్లీష్, మాస్టర్ అఫ్ సోషియాలజీ, మాస్టర్ అఫ్ జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్స్‌లలో అడ్మిషన్ కొరకు నిర్వహించే అర్హత పరీక్ష సీయూఈటీను జాతీయ స్థాయిలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్ టి ఏ) నిర్వహిస్తోందని, అభ్యర్థులు (ఎన్ టి ఏ)వెబ్సైటులో ఈనెల 19 లోపు ఆన్లైన్ లో ధరఖాస్తు చేసుకోవాలని కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టీ.వీ.కట్టిమని తెలిపారు. ప్రతి పీజీ ప్రోగ్రాంలో 20 సీట్లు ఉంటాయని వీటిని జాతీయ రిజర్వేషన్ పాలసీకి లోబడి భర్తీ చెయ్యడం జరుగుతుందని తెలిపారు. వివరాలకు ఎన్‌టిఏ వెబ్‌సైట్‌లో సి యు ఈ టి (పీజీ) బ్రోచర్ డౌన్లోడ్ చేసుకొని చదివి ఆన్లైన్ లో అప్లై చేసుకోవాలని తెలిపారు.

వైద్య సేవల్ని చేరువ చేయడమే ప్రభుత్వ లక్ష్యం
- ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ప్రజలకు ప్రాథమిక వైద్య సేవల్ని మరింత చేరువ చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘు రాజు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకముగా చేపడుతున్న 'ఇంటింటికీ కుటుంబ వైద్యుడు అనే విధానం' కార్యక్రమంలో ఎమ్మెల్సీ రఘురాజు ముఖ్య అతిథిగా పాల్గొని ఎస్.కోట మండలం సంతగైరమ్మపేట గ్రామంలో గురువారం ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భముగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ విలేజ్ క్లినిక్స్‌లో 24 గంటలపాటు వైద్య సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. ఒక్కొక్క గ్రామీణ వైద్య క్లినిక్ పరిధిలో 2 వేల మందికి వైద్య సేవలు అందిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.పి సండి సోమేశ్వరరావు, జెడ్పీటిసి ఎమ్.వెంకటలక్ష్మి, వైస్ ఎం.పి.పి ఇందుకూరి సుధారాజు, స్థానిక సర్పంచ్ జి.కళావతి, వార్డు మెంబర్ కృష్ణంనాయుడు, నాయకులు గనివాడ రవి రాఘవరావు, గోగాడ అప్పా రావు, చలుమూరు దేముడు, గోగాడ రామకృష్ణ పాల్గొన్నారు.

జిల్లాలో హిందీ పరీక్ష ప్రశాంతం

విశాలాంధ్ర - పార్వతీపురం: జిల్లాలో గురువారం జరిగిన పదోతరగతి పబ్లిక్ పరీక్షలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా విద్యా శాఖాధికారి డాక్టరు రమణ ఒక ప్రకటనలో తెలిపారు. రెండో రోజు జరిగిన హిందీ పరీక్షకు సంబంధించి 10వేల 749మంది విద్యార్థులకు గాను 10వేల 720 మంది హాజరుకాగా 29మంది గైర్హాజరు అయినట్లు తెలిపారు.

సంపత్ వినాయక ఆలయంలో పూర్ణాహుతి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: సంపత్ వినాయక ఆలయం వార్షికోత్సవం సందర్భంగా గురువారం దేవాలయం ఆవరణలో ఉదయం హోమం, పూర్ణహుతి కార్యక్రమం వైభవంగా జరిగింది. ఆలయ వ్యవస్థాపకులు ఎడ్ల పైడిరాజు , ఆలయ కమిటీ సభ్యులు తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎడ్ల పైడిరాజు మాట్లాడుతూ శుక్రవారం కూడా హోమం, కార్యక్రమం జరుగుతోందని ఈ కార్యక్రమాలకు జిల్లా వ్యాప్తంగా ఉన్న భక్తులంతా హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమాలకు, విచ్చేసిన భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు చేపట్టారు.

విద్యా ప్రమాణాలు మెరుగుపరచాలి

విశాలాంధ్ర-రేగిడి : విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుపరచాలని వరప్రసాదరావు సూచించారు. గురువారం అంబాడ వెంకటాపురం పాఠశాలను తనిఖీ చేశారు. ముందుగా విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు పట్టిని తనిఖీ చేశారు. విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజన అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం, ఉపాధ్యాయులు ఉన్నారు.

పనుకువలసలో ఫ్యామిలీ డాక్టర్

విశాలాంధ్ర - తెర్లాం: మండలంలో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సీఎం వైయస్ జగన్ కీలకమైన నిర్ణయం తీసుకొని ముందడుగు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు, జెడ్పీ చైర్మన్ మజ్జి చిన్న శ్రీను ఆదేశాలు మేరకు గురువారం పణుకువలస గ్రామంలో పెరుమాళి పిహెచ్సి ఫ్యామిలీ డాక్టర్ వైద్య సేవలను ఎంపీపీ ఉమా లక్ష్మి, బొబ్బిలి ఏఎమ్ సీ చైర్మన్ బొమ్మి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ చేపేనా సత్యనారాయణ,జెడ్పీటిసి గర్భపు లుర్దూ,గ్రామ సర్పంచ్ సత్యనారాయణ చేతులు మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెరుమాళి పిహెచ్ డాక్టర్లు, ఎమ్పీడీఓ రామక్రిష్ణ, ఎమ్ఆర్వో డి.రాజేశ్వరరావు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు

విశాలాంధ్ర - నెల్లిమర్ల: గ్రామాలలో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపడుతున్నట్లు ఎంపీపీ అంబళ్ల సుధారాణి అన్నారు. నెల్లిమర్ల ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో గురువారం క్రాస్ ప్రోగ్రామ్ వ్యాన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో మరమ్మత్తుకు గురైన బోర్లను గుర్తించి బాగుచేయాలని కోరారు. కార్యక్రమంలో సౌత్ సెంట్రల్ రైల్వే సలహాసభ్యులు అంబళ్ల శ్రీరాములు నాయుడు, ఎంపీడీఓ గిరిబాల, ఆర్ డబ్ల్యూఎస్ ఎఇ మహమ్మద్ హిదాయత్ పాషా పాల్గొన్నారు.

ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం ప్రారంభం

విశాలాంధ్ర-జామి: మండలంలోని లొట్లపల్లి గ్రామంలో అలమండ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫ్యామిలీ డాక్టర్ విధానం ప్రోగ్రాంను ప్రారంభించారు. ఎంపిపి సబ్బవరపు అరుణ చేతుల మీదుగా 104 వాహనాన్ని పచ్చజెండా ఊపి ప్రారంభించడం జరిగింది. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో అలమండ వైద్యాధికారిణి డా. కెవిఎస్ పద్మావతి ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలకు వైద్య పరంగా వైద్యులను ఇంటి వద్దకే రప్పించే కార్యక్రమమని అన్నారు. గ్రామాలలో ఇకపై నిత్యం వైద్య బృందాలు పర్యటించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జె. సూరిదేముడు, విహెచ్‌సి ఎంపిహెచ్‌ఇవో నారాయణరావుతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రబాబుని కలిసిన బంగార్రాజు

విశాలాంధ్ర - డెంకాడ: నెల్లిమర్ల నియోజకవర్గం ఇంచార్జ్ బంగార్రాజు విశాఖపట్నంలో జరిగిన ఉత్తరాంధ్ర జోన్ 1 సమీక్ష సమావేశంలో చంద్రబాబు నాయుడుని నెల్లిమర్ల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి కర్రోతు బంగార్రాజు కలిశారు.

భూ సర్వే పనుల పరిశీలన

విశాలాంధ్ర - తెర్లాం: మండలంలో తహశీల్దార్ డి.రాజేశ్వరరావు వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు భూ రక్ష పథకంలో భాగంగా తెర్లాం మండలం సతివాడ గ్రామ రెవెన్యూ గ్రామ పరిధిలో జరుగుతున్న గ్రౌండ్ ట్రూతింగ్ పనులను సదరు గ్రామంలో గ్రామ సభ పెట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ సర్వే టీము తప్పకుండా రైతుల సమక్షంలోనే వారి వారి పొలాలను కొలతలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సదరు గ్రామ సర్పంచ్ పల్ల జానకి రామ్ ప్రసాద్, మండల సర్వేయర్ ఎం వెంకటరమణ, గ్రామ రెవెన్యూ అధికారి డి.రాము, సర్వే సిబ్బంది, గ్రామ పెద్దలు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

ప్రజల చెంతకు వైద్య సేవలు

విశాలాంధ్ర - మెంటాడ: డాక్టర్ వైయస్సార్ ఫ్యామిలీ డాక్టర్ పథకం ప్రారంభోత్సవం సందర్భంగా మెంటాడ మండలం చల్లపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల కొంపెంగి గ్రామంలో వైస్ ఎంపీపీ సారిక ఈశ్వరరావు చేతుల మీదుగా 104 సంచార వాహనాన్ని ప్రారంభించారు. 104 వాహనం ద్వారా ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు జిలాని భాష, సంజయ రాణి, కొంపంగి సర్పంచ్ రమణ, మీసాల పేట సర్పంచ్ రామునాయుడు, సర్పంచ్ రాము, ఎంపీడీవో త్రివిక్రమరావు ,వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డీఎస్సీని వెంటనే నిర్వహించాలి

విశాలాంధ్ర - బెలగాం : రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసేందుకు వెంటనే డిఎస్సీ నిర్వహించాలని ఎస్సీ ఎస్టీ నిరుద్యోగుల సంఘం పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులు సున్నంశెట్టి తిరుపతిరావు, ప్రధాన కార్యదర్శి కలమట శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత టీచర్ పోస్టులకు డిఎస్సీ నిర్వహించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాథమిక పాఠశాలల్లో చదువుతున్న మూడవ తరగతి నుండి ఐదవ తరగతి విద్యార్థులను హైస్కూల్స్ లో విలీనం చేయడం తగదన్నారు. ప్రతి గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి వరకు కొనసాగించాలని కోరారు.

జగనన్నే మా భవిష్యత్తు..మా నమ్మకం నువ్వే జగన్

విశాలాంధ్ర - బొబ్బిలి: పార్టీలకతీతంగా అర్హత ప్రామాణికంగా చేసుకొని ప్రభుత్వ పథకాలను ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్నారని ప్రతి ఇంటికి లక్ష రూపాయలపైనే లబ్ధి చేకూరిందని మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీ కృష్ణారావు అన్నారు. గురువారం పట్టణం మల్లంపేటలో సచివాలయ కన్వీనర్లతో జగనన్నే మా భవిష్యత్తు ప్రచార కార్యచారణపై సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఇంటి గోపాలరావు ,వార్డ్ కౌన్సిలర్స్, వార్డ్ ఇంఛార్జిలు తదితరులు పాల్గొన్నారు.

డ్రిప్ ఇరిగేషన్ యూనిట్ పరిశీలన

విశాలాంధ్ర-జామి: మండలంలోని అలమండ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన డ్రిప్ ఇరిగేషన్ యూనిట్‌ను జిల్లా ఎపిఎంఐపి పిడి పిఎన్‌వి లక్ష్మీనారాయణ పరిశీలన చేసారు. గ్రామంలోని జానకిరామరాజు అనే రైతు తనకు చెందిన 2.97 ఎకరాలకు గాను డ్రిప్ యూనిట్‌కు ధరఖాస్తు చేసుకోగా ప్రభుత్వం మంజూరు చేసింది. ఈమేరకు ఆయనకు చెందిన కొబ్బరి, సపోటా తోటలో ఎంఐ కంపెనీ తమ యూనిట్‌ను బిగించారు. ఈయూనిట్‌ను పిడి లక్ష్మీనారాయణ పరిశీలన చేసి ప్రారంభించారు.

మెరైన్ కమాండ్ గోవింద మృతికి సంతాపం

విశాలాంధ్ర - చీపురుపల్లి: ఇండియన్ నేవీ మెరైన్ కమాండ్ చందక గోవింద మృతికి విజయనగరం పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ సంతాపం తెలిపారు. చీపురుపల్లి నియోజకవర్గం పర్ల గ్రామానికి చెందిన చందక గోవింద ఇండియన్ నేవీ మెరైన్ కమాండోగా విధి నిర్వహణలో ట్రైనింగ్ నిమిత్తం ప్రమాదవశాత్తు మరణించడం మన దేశానికి మన ప్రాంతానికి ముఖ్యంగా వారి కుటుంబానికి తీరనిలోటు అన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నాను వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను ఆయన మృతి పట్ల నేవీ ఉన్నత అధికారులు సమగ్ర దర్యాప్తు జరిపి మరణానానికి గల కారణాలను తెలియపరచాలని కోరారు.

రిటైర్డ్ హెచ్ ఎం రామారావు మృతికి పలువురు సంతాపం

విశాలాంధ్ర, పార్వతీపురం: పార్వతీపురం ప్రాంతంలో విశేషసేవలు అందించి ఎంతో మందికి విద్యను నేర్పిన గురువు, పదవీ విరమణచేసిన ఉన్నత పాఠశాల ప్రదానోపాధ్యాయులు గంట రామారావు గురువారం ఉదయం అనారోగ్యంతో విశాఖలో ఆసుపత్రిలో మృతిచెందారు. ఆయన మృతదేహాన్ని పార్వతీపురం తీసుకుని వచ్చాక పెద్ద ఎత్తున జనాలు,నాయకులు,అధికారులు, ఎన్ జి ఓ సంఘాల నాయకులు,వైద్యులు, వైద్య సిబ్బంది

తదితరులు విచ్చేసి ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.పార్వతీపురం ఎమ్మెల్యే జోగారావు, వైఎస్సార్సీపీ ప్రజా ప్రతినిధులు,నాయకులు విచ్చేసి నివాళుర్పించారు. టీడీపి నియోజక వర్గం ఇంచార్జి బొబ్బిలి చిరంజీవులు, టీడీపీ నాయకులు పెద్ద ఎత్తున వచ్చి నివాళుర్పించారు. మృతి చెందిన రామారావు మాస్టారు బార్య రిటైర్డ్ ప్రిన్సిపాల్ కాగా, అతని కుమారులో ఒకరు విదేశాల్లో ఉండగా మరొకరైన జి వి ఎస్ కిషోర్ మన్యంజిల్లా ఎన్ జి ఓ సంఘం అధ్యక్షుడుగా, రాష్ట్ర ఎన్ జి ఓ సంఘంలో కీలకమైననేతగా ఉండటమే గాక పార్వతీపురం జిల్లా కేంద్రంలో అన్ని వర్గాల వారికి మెరుగైన సేవలు అందించే వ్యక్తి కావడం గమనార్హం.

సామాన్య ప్రజలకు కార్పొరేట్ వైద్యం

- డిప్యూటీ సీఎం పీడిక రాజన్న దొర

విశాలాంధ్ర - పాచిపెంట: సామాన్య ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించి ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించుటకొరకు గ్రామస్థాయిలో ఆరోగ్య సేవలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం ప్రారంభించినట్లు ఉప ముఖ్యమంత్రి మరియు గిరిజన సంక్షేమశాఖమంత్రి పీడిక రాజన్నదొర తెలిపారు. పాచిపెంట మండలం మోసూరు గ్రామంలో ఉప ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్నదొర జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్‌తో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఏర్పాటు ద్వారా వైద్యులకు ప్రజలకు తత్స సంబంధాలు మెరుగుపడతాయని అన్నారు. ఈ కార్యక్రమం విజయవంతంగా పనిచేయుటకు ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కి ఇద్దరు వైద్యులను నియమించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా 67రకాల మందులు, 14 రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలు అందించడం జరుగుతుందని, ప్రతి గ్రామ ఆరోగ్య క్లినిక్ లలో జిల్లా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో గల వైద్యులు మరియు నిపుణుల నుండి సంప్రదింపులు పొందడానికి వీడియో సౌకర్యంతో టెలి కన్సల్టేషన్ అందించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బి. జగన్నాథ రావు, ప్రోగ్రాం అధికారి డా.వినోద్, స్థానిక వైద్య అధికారి, మండల తహశీల్దారు, ఇతర అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

రీ సర్వే పనుల పూర్తికి చర్యలు

విశాలాంధ్ర - పార్వతీపురం/బెలగాం: రీ సర్వే పనులు సకాలంలో పూర్తిచేయుటకు కావలసిన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కెఎస్ జవహర్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడారు. రీ సర్వే పనులు సకాలంలో పూర్తిచేయుటకు కావలసిన ఏర్పాట్లు చేయడం జరిగిందని, పనులు ప్రగతిని ప్రతిరోజు సమీక్షిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కెఎస్ జవహర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ లో రీ సర్వే, జాతీయరహదారుల నిర్మాణానికి భూసేకరణ, విద్య, వ్యయసాయం తదితర పథకాల అమలును సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సంయుక్త కలెక్టర్ ఓ. ఆనంద్, పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి. విష్ణు చరణ్, జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకటరావు, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి డా. ఎంవిఆర్ కృష్ణాజి, డి.ఆర్.డి.ఎ ప్రాజెక్టు డైరెక్టర్ పి. కిరణ్ కుమార్, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ.ప్రభాకరరావు, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, జిల్లా పశు సంవర్ధక అధికారి ఎ.ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ నిప్పులు పడి వ్యక్తికి గాయాలు

విశాలాంధ్ర - బెలగాం : కరెంటు నిప్పులు పడి వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన గురువారం ఉదయం జరిగింది. పార్వతీపురం జిల్లా ఆసుపత్రి ఔట్ పోస్టు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మక్కువ మండలం చెముడు గ్రామానికి చెందిన కోట శంకర్రావు వ్యవసాయం చేస్తూ ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ గా కూడా చేస్తుంటాడు. గురువారం ఉదయం 10.30 గంటల సమయంలో గ్రామంలోని కర్రివీధిలో జగదీష్ చికెన్ షాపులో కరెంట్ లేదని సింహాద్రి శెట్టి అనే వ్యక్తి అక్కడి కరెంటు స్తంభం ఎక్కి వైర్లు కలపరా అని చెప్పగా అంతట శంకర్రావు ఎబి స్విచ్ ఆఫ్ చేసి కరెంటు స్తంభం ఎక్కి వైర్లు కలిపి స్తంభంపై నుండి దిగుచుండగా సింహాద్రి శెట్టి పైనే ఏదో తేడా ఉంది వైరు కదువు అని చెప్పగా న్యూట్రల్ వైరు పట్టుకొని కదపడంతో ఆవైర్లు రాపిడి జరిగి కరెంటు నిప్పులు శంకర్రావు రెండు తొడల మద్య పడ్డాయి. ఆసమయంలో శంకర్రావు లుంగీ కట్టుకోని ఉండడంతో రెండు తొడలు, పురజాలు కాలి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే మక్కువ పి.హెచ్.సికి తరలించగా మెరుగైన వైద్యం నిమిత్తం పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి రాగా వైద్యులు చికిత్స అందించారు. పార్వతీపురం జిల్లా ఆసుపత్రి ఔట్ పోస్టు పోలీసులు వివరాలను నమోదు చేసినట్లు తెలిపారు.

గడప-గడపకూ మన ప్రభుత్వంలో కోలగట్ల

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: నగరంలోని 20వ డివిజన్ శాంతినగర్ లోని అరుంధతి నగర్ లో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి పాల్గొన్నారు. గురువారం సాయంత్రం ఆ డివిజనకు చేరుకున్న ఆయనకు స్థానికులు, వైసీపీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. పథకాల ద్వారా లబ్ధి పొందిన వారి వివరాలతో కూడిన బుక్లెట్లను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ ఓ వైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమం అందిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదర్శ పాలన అందిస్తున్నారన్నారు. అందుకే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల ముంగిటకు ధైర్యంగా వెళుతున్నామని చెప్పారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కంటుభుక్త తవిటిరాజు, డిప్యూటీ మేయర్ రేవతి దేవి, డివిజన్ అధ్యక్షులు వచ్చిగుళ్ళ కృష్ణమూర్తి, కాళ్ళ సూరిబాబు, మహిళా అధ్యక్షురాలు గుండు విమల, గుండు శ్రీను, యువజన అధ్యక్షులు సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అండగా ఉండాలి: ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర -బొబ్బిలి:సంక్షేమం,అభివృద్ధి తన రెండు కళ్ళుగా భావిస్తూ కుల,మత,పార్టీలు బేధంలేకుండా పారదర్శకంగా పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి ప్రజలంతా అండగా ఉండాలని స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు కోరారు.గురువారం మండలంలోని కాశిందొర వలస, నరాయనప్పవలస గ్రామంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాలుగేళ్ళ పాలనలో చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను లబ్ధిదారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శంబంగి లక్ష్మీ,వేణుగోపాలనాయుడు, జడ్పీటీసీ సంకిలి శాంతకుమారి,నారాయణప్పవలస సర్పంచ్ జాగరవు శ్రీనివాసరావు, కాశిందొర వలస సర్పంచ్ కరణం దాలమ్మ,జేసిఎస్ మండల కన్వీనర్ తమ్మిరెడ్డి దామోదర్,మాజీ సర్పంచ్ కడపుకుటి సూర్యారావు,ఉత్తరావల్లి అప్పలనాయుడు, ఎంపీడీఓ అల్లు భాస్కరరావు,వైసీపీ నాయకులు, సచివాలయ కన్వీనర్లు,సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

పశు విజ్ఞాన బడులు ద్వారా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం

విశాలాంధ్ర - శృంగవరపుకోట : పశు విజ్ఞాన బడుల ద్వారా రైతులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలుసుకొని పాడి పశువుల పెంపకంలో దాన్ని వినియోగించుకోవాలని తెలియపరిచారు. ఎస్.కోట మండలం, సీతారాంపురం గ్రామంలో గురువారం నిర్వహించిన పశు విజ్ఞాన బడి కార్యక్రమానికి జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రమణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృత్రిమ గర్భోత్పత్తికి ఆడ పెయ్యల వీర్యము అందుబాటులో కలదనీ, రైతులు వినియోగించుకోవాలని కోరారు. గడ్డికోసే యంత్రాలు సబ్సిడీ మీద అందిస్తున్నామని తెలియజేశారు. టిఎంఆర్ దాణాను కూడా 60% సబ్సిడీ మీద అందిస్తున్నట్టుగా తెలియజేశారు. పశుగ్రాస విత్తనాలను 70% రాయితీపై అందిస్తున్నట్టుగా తెలిపారు. ఎస్.కోట మండలంలో ఇప్పటి వరకు నాలుగు టన్నుల పశుగ్రాస విత్తనాలు అందించినట్టు తెలియజేశారు. మండలంలో 210 ఎకరాల గడ్డి క్షేత్రాలు ఉన్నట్లుగా తెలియజేశారు.

వారణాసి రైలును పార్వతీపురంలో ఆపాలి

విశాలాంధ్ర - బెలగాం : విశాఖపట్నం నుండి వారణాసికి నడిపే వేసవి ప్రత్యేక రైలును పార్వతీపురంలో ఆపాలని జనసేన పార్టీ నాయకులు కోరారు. గురువారం ఆ పార్టీ నాయకులు వంగల దాలి నాయుడు, రాజాన రాంబాబు, బంటు శిరీష్, జిల్లా కన్స్యూమర్స్ ఫోరం పాసింజర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వారణాసి శ్రీహరి తదితరులు పార్వతీపురం రైల్వే స్టేషన్ మాస్టర్ మజ్జి రామకృష్ణను కలిసి కొత్తగా విశాఖపట్నం నుండి వారణాసికి నడిపే సమ్మర్ స్పెషల్ వీక్లీ ట్రైన్ గురించి చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖపట్నం నుండి వారణాసికి కొత్తగా వీక్లీ సమ్మర్ స్పెషల్ ట్రైన్ ను నడిపేందుకు రైల్వే శాఖ నిర్ణయం తీసుకోవడం సంతోషదాయకమన్నారు. అయితే దీని స్టాపు పార్వతీపురంలో లేకపోవడం బాధాకరమన్నారు. కాబట్టి పార్వతీపురంలో ఈ ట్రైన్ ఆపేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ రైల్వే స్టేషన్ మాస్టర్ ద్వారా రైల్వే డివిజనల్ మేనేజర్ కు జనసేన పార్టీ నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. తక్షణమే విశాఖ వారణాసి సమ్మర్ స్పెషల్ ట్రైన్ పార్వతీపురంలో ఆగేలా చర్యలు తీసుకోవాలని స్టేషన్ మాస్టర్ మజ్జి రామకృష్ణను కోరారు.

ప్రొ. పద్మజకు పీహెచ్‌డీ

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం గురజాడ నందు ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగం విభాగా ధిపతిగా పనిచేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ ఏ పద్మజకు తాను రీసెర్చ్ చేసిన ఆటోమేటిక్ జనరల్ కంట్రోల్ ఆఫ్ మల్టీ ఏరియా హైబ్రిడ్ పవర్ సిస్టమ్స్ అనే అంశం మీద చేసిన పరిశోధనకు గాను జేఎన్టీయూ కాకినాడ పీహెచ్డీ ప్రధానం చేశారు. పీహెచ్డీ పొందిన డాక్టర్ ఏ పద్మజను జేఎన్టీయూ గురజాడ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి స్వామి నాయుడు అభినందించారు.

సజావుగా పది పరీక్షలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: ఇటీవల ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు గురువారం హిందీ పరీక్షలో జిల్లాలో ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సజావుగా నిర్వహించారు. పరీక్షలకు సంబంధించి 127 పరీక్ష కేంద్రాల్లో 24,095 విద్యార్థులకు గాను 24,039 మంది హాజరై 56 మంది గైరాజరయ్యారు. ఇక ప్రైవేట్ విద్యార్థులు విషయానికి వస్తే మొత్తం 50 మంది గాను 26 మంది విద్యార్థుల హాజరై 24 మంది గైరాజరయ్యారు. మొత్తంగా చూసుకుంటే 99.76% జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు హాజరయ్యారు. దీనికి సంబంధించి స్క్వాడ్ సిబ్బంది మొత్తం 55 పరీక్ష కేంద్రాలను తనిఖీలు చేసినట్లు డీఈవో లింగేశ్వర రెడ్డి తెలియజేశారు.

రాధాకృష్ణ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే దంపతులు

విశాలాంధ్ర - కురుపాం: హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ సాలూరు రాధాకృష్ణ అనారోగ్యంతో బుధవారం సాయంత్రం తుదిశ్వాస విడిచారు. సమాచారం తెలుసుకున్న కురుపాం ఎమ్మెల్యే పాముల. పుష్పశ్రీవాణి ,భర్త పరీక్షిత్ రాజుతో వెళ్లి పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

10న చలో పార్వతీపురం ఎంఈఓ ఆఫీసు

విశాలాంధ్ర - బెలగాం : పార్వతీపురం ఎంఈఓ వైఖరికి నిరసనగా ఈ నెల 10వ తేదీన యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఛలో ఎంఈఓ ఆఫీసు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి. రమేష్, ఎస్.మురళీమోహన్‌రావులు తెలిపారు. పార్వతీపురం ఎంఈఓ ఉపాధ్యాయుల సమస్యల పట్ల నిర్లక్ష్య ధోరణిలో ఉంటున్నారని, అలాగే ఉపాధ్యాయులపై కక్ష సాధింపులు చేపడుతూ నచ్చిన వారికి సిఎల్ లు మంజూరు చేయడం నచ్చని వారికి మంజూరు చేయడం లేదని, మహిళా ఉపాధ్యాయులపై దుర్భాషలాడుతూ ఏపనికైనా ఆఫీసుకు రావాలని చెబుతున్నారని అన్నారు.

ప్రభుత్వ సహాయానికి ధ్రువీకరించండి

విశాలాంధ్ర - కురుపాం: రాష్ట్ర ప్రభుత్వం హిజ్రాలకు కమ్యూనిటీ భవనం నిర్మాణానికి మంజూరు చేసిన స్థలానికి పట్టా ఇవ్వాలని తహశీల్దార్ ఆర్.రమేశ్ కుమార్ ను హిజ్రాలు నాయకురాలు గీతా రాణి గురువారం కోరారు. సందర్భంగా ఆయన వారం రోజుల్లో పట్టామంజూరుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మత్స్య శాఖాధికారుల నిర్లక్ష్యంతో మత్స్యసంపద దోపిడీ

విశాలాంధ్ర - వంగర: మడ్డువలస డ్యాంలో మత్స్య సంపద దోపిడీ యదేచ్ఛగా కొనసాగుతుంది. గురువారం కొంతమంది మత్స్యకారులు మడ్డువలస జలాశయ పథకంలో దిగి ఇష్టానుసారంగా మత్స్యసంపదను దోచుకొన్నట్లు తెలిసింది. లక్షల రూపాయల విలువ చేసే చేపలు వేట చేసి, విక్రయించటానికి తరలించినట్లు సమాచారం. సకాలంలో ప్రభుత్వానికి చెల్లించ వలసిన లీజు నిధులు సొసైటీ వారు చెల్లించక పోయినప్పటికీ, సంబంధిత అధికారులు డ్యాంలో కట్టుదిట్టమైన చర్యలు చేపట్ట నందువల్లనే ఎవరికి వారు ప్రతీరోజు వేటకువెళ్లి, అందులో మత్స్య సంపదను కొల్లగొడుతున్నారన్న ఆరోపణలున్నాయి. మత్స్యశాఖాధికారుల నిర్లక్ష్యం వల్లనే ప్రభుత్వానికి చెల్లించవలసిన లక్షలాది రూపాయలు లీజు ప్రభుత్వానికి సకాలంలో చెలంచపోయినప్పటికీ పట్టించుకోవటం లేదన్న విమర్శలున్నాయి.

పోగొట్టుకున్న పెండ్లి బట్టలు అప్పగింత

విశాలాంధ్ర - విజయనగరం క్రైమ్: పోగొట్టుకున్న పెండ్లి బట్టలను 1వ పట్టణ పోలీసులు గురువారం బాధితులకు అప్పగించారు.తెర్లాం మండలం సతివాడ గ్రామానికి చెందిన ఎందువ చిన్నారావు కుటుంబ సభ్యులు బాలాజీ బట్టల మార్కెట్‌లో పెండ్లి బట్టలు కొనుగోలు చేసి, కొత్తపేటకి చెందిన ఆటో లో ప్రయాణించి, పెండ్లి బట్టలు బ్యాగును ఆటోలో వదిలేశారు. ఈ విషయమై పోగొట్టుకున్న వారు 1వ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చెయ్యగా, పోలీసులు విచారణ చేపట్టి, సిసీ కెమెరాలు ఆధారంగా పోలీసులు ఆటోను గుర్తించారు. ఆటో డ్రైవరు నైదాన మోహన్ బాబు కూడా ఆటో వెనుక ఉన్న బ్యాగును గమనించలేదు. ఆటో డ్రైవరు 1వ పట్టణ పోలీసులకు బ్యాగు అప్పగించడంతో సుమారు 30 వేల రూపాయలు విలువైన పెండ్లి బట్టలను ఫిర్యాదుదారులకు 1వ పట్టణ ఎస్ఐలు రామ గణేష్, భాస్కరరావులు అప్పగించారు..

గిరిజనుల చిరకాల వాంఛ నెరవేరకుంటే పదవికి రాజీనామా

విశాలాంధ్ర - వేపాడ :- మండలంలోని కొండగంగుబూడి శివారు సంగం వలస, సారవానిపాలెం గిరిజన గ్రామాల ప్రజల సౌకర్యర్థం ఇసుకగెడ్డపై వంతెన గిరజనుల చిరకాల వాంఛగా మిగిలిపోయిందని ఆ ఇసుక గెడ్డపై వంతెన నిర్మించకుంటే తన పదవికి పార్టీకి రాజీనామా చేస్తామని అధికార వైఎస్ఆర్ పార్టీకి చెందిన మండల వైస్ ఎంపీపీ దాయిరి ముత్యాలమ్మ ఆమె భర్త వైసీపీ నాయకుడు దాయిరి నర్సింహమూర్తి ప్రకటించారు. గురువారం వారిద్దరూ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ దశాబ్దాల తరబడి ఈ ఇసుక గెడ్డపై బ్రిడ్జి నిర్మించాలని కోరుతున్నా పాలకులు పట్టించుకోవడం లేదని తద్వారా ఈ గెడ్డపై బ్రిడ్జి నిర్మించకపోవడంతో అత్యవసర సమయంలోను ప్రయాణించడానికి నిత్యావసర సరుకులు తెచ్చుకోవడానికి నానా అవస్థలు పడాల్సి వస్తుందని వాపోయారు.గత ప్రభుత్వ హయాంలో రూ.1 కోటి 20లక్షలు ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు మంజూరై టెండర్ ప్రక్రియ పూర్తయి సంబంధిత గుత్తేదారు మెటీరియల్ సిద్ధం చేసిన తర్వాత కూడా పనులు నిలిపివేశారన్నారు. వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్ని సార్లు విజ్ఞప్తి చేసినా ఎవరూ పట్టించుకోవడం లేదని బుధవారం కే.జీ.పూడిలో జరిగిన నువ్వే మా నమ్మకం జగన్ కార్యక్రమంలో మా గ్రామాలకు చెందిన గృహసారదులు, వంతెన నిర్మించనందుకు నిరసనగా గైర్హాజరు అయ్యారన్నారు.ఈ వంతెన కోసం నిధులు మంజూరు కోరుతూ ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు, స్థానిక వైసీపీ నేతల దృష్టికి తీసుకుపోవడం జరిగిందని ఎమ్మెల్యే దృష్టికి కూడా తీసుకుపోతామన్నారు. పాలకులు వెంటనే చర్యలు తీసుకోకుంటే మాకు ఓట్లేసి గెలిపించిన ఈ పదవి మాకు అవసరం లేదని ప్రజల ఆకాంక్ష మేరకు పదవికి పార్టీకి రాజీనామా చేస్తామని దాయిరి ముత్యాలమ్మ దంపతులు వారి మనోగతాన్ని వెల్లడించారు.